బుధవారం 09-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 480 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com




# హర్యానా ప్రజలకు సెల్యూట్

## జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతం

## ఎక్స్‌లో పోస్టు చేసిన ప్రధాని మోడీ

ముందడుగు జాతీయం:

హర్యానాలో 'భారతీయ జనతా పార్టీకి మరోసారి స్పష్టమైన మెజారిటీని అందించినందుకు హర్యానా ప్రజలకు నేను సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని మోడీ అన్నారు. ఇది అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాల విజయం. ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఏ రాయిని వదిలిపెట్టబోమని నేను వారికి హామీ ఇస్తున్నాను'.అని తెలిపారు. 'ఈ గొప్ప విజయం కోసం అవిశ్రాంతంగా, పూర్తి అంకితభావంతో పనిచేసిన నా కార్మిక సహోద్యోగులందరికీ నా హృదయపూర్వక అభినందనలు' అని ఎక్స్ లో పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రజలకు మంచి సేవ చేయడమే కాకుండా తమ అభివృద్ధి ఎజెండాను తెలియజేశారన్నారు. ఫలితంగా హర్యానాలో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించిందని ప్రధాని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పనితీరు గురించి ప్రధాని మోడీ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవి.. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎ రద్దు తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఇందులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం చెక్కుచెదరకుండా ఉందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. ఇందుకు జమ్మూ కాశ్మీర్‌లోని ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను.' అని తెలిపారు.

హర్యానా ఫలితాలలో

# ఈవీఎంలలో అవకతవకలు

- ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించం
- కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్



ముందడుగు హర్యానా:

హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడం లేదని వారు తేల్చిచెప్పారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని, ప్రజల అభీష్టాన్ని

మిగతా 2లో



భక్తులతో కిక్కిరిసిన తిరుమల గిరులు

మిగతా 2లో




కోల్‌కతా ఆసుపత్రిలో 50 మంది సీనియర్ వైద్యులు రాజీనామా

మిగతా 2లో



ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం

మిగతా 3లో




మహిళల కన్నీటి వరదలో సోనాగాచి..

మిగతా 4లో

## 70వ జాతీయ చలన చిత్ర

# అవార్డుల ప్రదానోత్సవం

## విజేతలకు పురస్కారాలు అందజేసిన రాష్ట్రపతి




## జాతీయ రహదారులపై

# మెరుగైన సౌకర్యాలు

## హంసఫర్ పాలసీని ప్రారంభించిన కేంద్రమంత్రి గడ్కరీ

ముందడుగు జాతీయం:



దేశంలోని జాతీయ రహదారుల వెంబడి ప్రయాణించే వారికి స్వచ్ఛమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్స్ వంటి సౌకర్యాలు లభించనున్నాయి. దీనికోసం ఉద్దేశించిన హంసఫర్ పాలసీని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ప్రారంభించారు. ఈ పాలసీ ప్రకారం పెట్రోల్ పంపుల వద్ద టాయిలెట్లతో పాటు వీల్‌ఛైర్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్, డార్మిటరీ, ఫుడ్ కోర్టు, ఏటీఎం, వాహనాల రిపేరింగ్ షాప్, ఫార్మసీ వంటివి

మిగతా 2లో

ముందడుగు
బుధవారం,
09-10-2024,
హైదరాబాద్

# హర్యానా ఫలితాలలో ఈవీఎంలలో అవకతవకలు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ తారుమారు చేసిందని ఆరోపించారు. మధ్యాహ్నం వరకు తాను ఈసీతో టచ్‌లో ఉంటూ మూడు జిల్లాల్లోని ఈవీఎంలపై ఫిర్యాదు చేసినట్లు జైరామ్ రమేశ్ తెలిపారు.

హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా, ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేష్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి పరిస్థితికి ఇవి పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇది ప్రజాభీష్టాన్ని తారుమారు చేయడమేనని, ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమేనని విమర్శించారు. ఉదయమే ఈసీ వెబ్ సైట్లో ఫలితాల సరళి అప్ డేట్ సరిగా జరగడం లేదంటూ జైరామ్ రమేశ్ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ.. కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతారాహిత్యం అని పేర్కొంది. మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయని అన్నారు.

# 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం

## విజేతలకు పురస్కారాలు అందజేసిన రాష్ట్రపతి

ముందడుగు ఢిల్లీ:

2022వ సంవత్సరానికి గానూ 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలు అందజేశారు. ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యా మేనన్ (తిరుచిత్రంబలం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డు అందుకున్నారు. 'కార్తికేయ 2' దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ఆట్టమ్' (మలయాళం), తెలుగు నుంచి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు, మిథున్ చక్రవర్తి 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారం స్వీకరించారు.

"దాదాపు 15 ఏళ్ల కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇది. చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతానికి దీన్ని బాధ్యతగా చూడకుండా సెలబ్రేట్ చేసుకోవాల్సిన తరుణమిది. నా సహ నటులు, 'తిరుచిత్రంబలం' బృందానికి ఈ అవార్డు అంకితమిస్తున్నా. మంచి దర్శకులు, రచయితలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నా" అని నిత్యా మేనన్ పేర్కొన్నారు. 'పొన్నియిన్ సెల్వన్ 1'కు గానూ ఉత్తమ సంగీతం (నేపథ్యం) విభాగంలో అవార్డు అందుకున్నారు ఎ.ఆర్. రెహమాన్. ఆయన మాట్లాడుతూ.. "ప్రాంతం, భాష.. ఇలా సినిమాకి ఎలాంటి పరిధుల్లేవు. ఇది నేను అందుకున్న ఏడో జాతీయ అవార్డు. దీనికి కారకులైన ఫిల్మ్‌మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు మణిరత్నానికి కృతజ్ఞతలు" అని అన్నారు.

# జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాలు

## హంసఫర్ పాలసీని ప్రారంభించిన కేంద్రమంత్రి గడ్కరీ

(మొదటిపేజీ తరువాయి)

సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయంటూ ఆ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ విధానం వల్ల జాతీయ రహదారులపై ప్రయాణికులకు మెరుగైన, ఆనందదాయకమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కొత్తగా ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని చెప్పారు. తద్వారా ఆయా సౌకర్యాలు అందించే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు రానున్న రోజుల్లో మెరుగైన సేవలకు హంసఫర్ అనేది పర్యాయపదంగా మారనుందని చెప్పారు. ప్రయాణికులతో పాటు డ్రైవర్లకూ జాతీయ రహదారుల వెంబడి సేవలు లభిస్తాయన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన తిరుమల గిరులు

## గరుడ వాహన సేవలో భారీ భక్త జనం



ముందడుగు తిరుపతి:

ఏడుకొండల వాడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి గరుడ వాహన సేవ నేపథ్యంలో తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిశాయి. గరుడ వాహన సేవను వీక్షించేందుకు భక్తజనం భారీగా తరలివస్తున్నారు. మాడ వీధుల్లోని 231 గ్యాలరీలు నిండిపోయాయి. దీంతో శిలా తోరణం కూడలి నుంచి క్యూలైన్‌లోకి ప్రవేశించాలని తితిదే అధికారులు కోరుతున్నారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తున్నారు. భక్తజనం గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మారుమోగుతున్నాయి. గరుడోత్సవంలో భాగంగా సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు శ్రీమలయప్ప స్వామి మాడవీధుల్లో విహరించనున్నారు. సుమారు 3.5 లక్షల మంది భక్తులు వాహన సేవను తిలకించేందుకు ఆస్కారం ఉంది. గ్యాలరీల్లో సుమారు రెండు లక్షల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు, గరుడ వాహన సేవకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. గరుడ సేవకు 400లకు పైగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన అధికారులు.. 3వేల ట్రిప్పులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

# కోల్‌కతా ఆసుపత్రిలో 50 మంది సీనియర్ వైద్యులు రాజీనామా

ముందడుగు పశ్చిమ బెంగాల్:




పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించగా.. తాజాగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

ముందడుగు
బుధవారం,
09-10-2024,
హైదరాబాద్

# ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం

## సమీప ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపు



**ముందడుగు హర్యానా:**

హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జులనా అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం సాధించారు. వినేష్ ఫోగట్ తన సమీప ప్రత్యర్థిపై **6,015** ఓట్ల తేడాతో గెలుపొందారు. వినేశ్‌కు మొత్తం **65,080** ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి యోగేశ్ కుమార్‌కు **59,065** ఓట్లు వచ్చాయి. గెలుపు అనంతరం తన విజయంపై వినేశ్ ఫోగట్ మొదటిసారి స్పందించారు. 'ఇది ఎల్లప్పుడూ దేశంలో పోరాట మార్గాన్ని ఎంచుకునే ప్రతి అమ్మాయి గెలుపు. మహిళల పోరాటం వృథా కాదు. సత్యమే గెలిచింది. ఈ దేశం నాకిచ్చిన ప్రేమను నేను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను' అని అన్నారు. ఫలితాలపై ఇంకా క్లారిటీ రాలేదని, హర్యానాలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.

## 6వ రోజు కాత్యాయని అలంకారం రూపంలో

# భ్రమరాంబ అమ్మవారు

**ముందడుగు శ్రీశైలం**

దసరా నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న వివదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాత్యాయని స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గలలో అరవ రూపమైన ఈ దేని చతుర్భుజాలను కలిగి ఉండి, కుడివైపున అభయ హస్తాన్ని వరదముద్రను, ఎడమవైపున పద్యాన్ని ఖడ్గాన్ని ధరించి ఉంటుంది, కాత్యాయనిదేనిని ఆరాధించడం వల్ల రోగ, శ్లోక, భయాలను తొలగించుకోవచ్చునని చెప్పబడింది. ఇంకా శ్రీ కృష్ణుని భర్తగా పొందేందుకు గోపికలు ఈ అమ్మవారినే పూజించారట. కాత్యాయని ఆరాధన వల్ల జన్మజన్మల పాపాలన్నీ కూడా హరింపబడుతాయంటారు.



# హైదరాబాద్‌లో ఎలివ్ సెలూన్‌ను ప్రారంభించిన అక్కినేని నాగార్జున..




**ముందడుగు హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో ఎలిప్ సెలూన్ ఏర్పాటైంది. ఈ బ్రాంచ్ ను అక్కినేని నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఎలివ్ సలోన్ హైదరాబాద్లోని లగ్జరీ బ్యూటీ ల్యాండ్ స్కేప్ను పునర్నిర్వచించటానికి హామీ ఇచ్చింది. అబాంట్‌గార్డ్ సేవలను ప్రత్యేకమైన పాంపరింగ్ అనుభవాన్ని అందిస్తోంది.

ఎలిద్ సలోన్ సీ ఆదిత్య శర్మ మాట్లాడుతూ.. తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈవెంట్లో నాగార్జున హాజరు ప్రాముఖ్యతను హైలైట్ చేశాడు. "నాగార్జున మా మొదటి సెలూని హైదరాబాద్లో ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఎలిప్ సలోన్ ప్రాతినిధ్యం వహిస్తున్న దానికి ఉన్నత ప్రమాణాన్ని సెట్ చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా, నాగార్జున సెలూన్ గురించి తన అభిప్రయాన్ని పంచుకున్నారు, అతను దుబాయ్ లో కనిపించే విలాసవంతమైన ప్రమాణాలతో పోల్చుతూ, ఇంటీరియర్స్, స్థలం మొత్తం వైటిని ఇష్టపడుతున్నానని పేర్కొన్నాడు.

# ఒప్పో ఇండియా దీపావళి బ్రాండ్ ప్రచారకర్తగా విశ్వక్ దీప్



**ముందడుగు హైదరాబాద్**

ఈ దీపావళికి ఒప్పో ఇండియా తన కొత్త క్యాంపెయిన్ విశ్వక్ దీప్ తో పండుగ స్ఫూర్తికి మరింత వెలుగుల్ని తీసుకువచ్చింది. ఆకర్షణీయమైన ఫిలిం, కర్షణీయమైన డిజిటల్ అనుభవాల శ్రేణితో ప్రారంభించిన క్యాంపెయిన్ భారతదేశం వ్యాప్తంగా ప్రత్యేకమైన దీపావళి వేడుకలను అన్వేషిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సారాంశాన్ని ప్రబోధిస్తుంది. "ప్రతి దీపావళి విశ్వాసపు దీపాన్ని వెలిగిస్తుంది" అనే సందేశంతో, ఈ పండుగ సీజన్‌లో ప్రజలను, సముదాయాలను అనుసంధానం చేసే లోతైన నమ్మకాన్ని, ఆకాంక్షలను వేడుక చేసుకుంటుంది.

ఒప్పో ఇండియా బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ కరణ్ దువా మాట్లాడుతూ, "మన్నికైన మరియు విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా మా వినియోగదారులకు ప్రీమియం అనుభవాలను అందించేందుకు ఒప్పో ఇండియా నిబద్ధతతో నమ్మకం మరియు స్థితిస్థాపకత సెంటిమెంట్ ప్రతిధ్వనిస్తుంది" అని వివరించారు.

## యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో

# దుర్గా మాత పల్లకి సేవ



**ముందడుగు కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట శివాలయం దగ్గర యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు సాయంత్రం జమ్మికుంట పుర వీధులలో దుర్గా మాత పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కోలాటాలు ఆడుతూ భజన సంకీర్తనలతో ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యువ శక్తి యూత్ సభ్యులు, 30 వ వార్డ్ కౌన్సిలర్ మద్ది లావణ్య, పండితులు మండలేముల దుర్గా ప్రసాద్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముందడుగు
బుధవారం, 09-10-2024, హైదరాబాద్



## విద్యార్థుల అందరిది ఒకే కులం

మతం అనేది పూజ గది వరకే ఉండాలి. కులం మన గడపదాటకూడదు.. అలాంటి ఆలోచనలతోనే విద్యార్థులను తీర్చిదిద్దాలి. విద్యార్థులను కులాలు, మతాలకు అతీతంగా తల్లిదండ్రులు పెంచాలి.

పాఠశాల అనేది విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తోంది, సమాజంలో ఏలా నడవాలో మెలకువలు నేర్పుతోంది. పాఠశాల నిరంతరం విద్యార్థులకు మంచి విలువలు, మానవత్వం, ఇతర నైపుణ్యాలతో కూడిన జ్ఞానాన్ని బోధించే దేవాలయంగా ఉండాలి కాని కులాలకు, మతాలకు సాధ్యమైనంత దూరంగా వారిని పెంచాలి.

అప్పుడు అందరిలో మేమంతా ఒకటే అనే భావన ఏర్పడుతోంది.. విలువలు గల సమాజం నిర్మాణమవుతోంది.

- మాజీ సిబిఐ జెడీ లక్ష్మినారాయణ



## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

ముందడుగు, హైదరాబాద్:

పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ చార్మినార్ జోన్‌లోని అత్తాపూర్, రాజేంద్రనగర్, ఆరాంఘర్, మీర్‌ఆలం ట్యాంక్, బహదూర్‌పుర తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, స్థితిగతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఈ విషయంలో ప్రజలు పరిశుభ్రత పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించేలా పర్యవేక్షించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్‌లను తొలగించాలని, సీ అండ్ డీ వేస్ట్‌ను ప్రత్యేక వాహనాల ద్వారా తరలించాలని సూచించారు. దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫాగింగ్ చేయాలని ఆదేశించారు.

# మహిళల కన్నీటి వరదలో సోనాగాచి..

## మహిళల శరీరాలపై చిత్రహింసలు

## ఒక్కో మహిళది ఒక్కో చరిత్ర

## ఆసియాలోనే అతిపెద్ద రెడ్ లైట్ ఏరియా

ముందడుగు:

వ్యభిచారం.. అది కొన్ని దేశాల్లో చట్టబద్ధం.. మరికొన్ని దేశాల్లో చట్టవిరుద్ధం.. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రదేశాలలో పెద్ద, పెద్ద రెడ్‌లైట్ ఏరియాలు ఉన్నాయి.. వ్యభిచార గృహాలలో ఏ పురుషుడైనా డబ్బు ఇచ్చి స్త్రీ శరీరంతో వ్యాపారం చేస్తాడు. ఆ స్త్రీ కూడా కొన్ని రూపాయల కోసం తన శరీరాన్ని త్యాగం చేస్తుంది. భారతదేశంలో వ్యభిచారం చట్టవిరుద్ధం అని తెలిసినప్పటికి.. ఢిల్లీ నుండి కలకత్తా వరకు, మహారాష్ట్ర నుండి బీహార్ వరకు ఈ మురికి వ్యాపారం జరిగే ప్రతిచోటా ఇటువంటి ప్రాంతాలు కనిపిస్తాయి. అంతే కాదు ఆసియాలో అతిపెద్ద రెడ్ లైట్ ఏరియా కూడా భారతదేశంలోని పశ్చిమ బెంగాల్‌లో ఉంది. దీని పేరు సోనాగాచి.



### దుర్గామాత విగ్రహానికి మట్టి ఇవ్వని ప్రాంతం..

దుర్గామాత విగ్రహం కోసం ఇక్కడి నుంచి మట్టిని తీసుకెళ్తారేమో కానీ ఇక్కడి మహిళలకు ఇతర మహిళలకు లభించే గౌరవం ఇప్పటికీ లభించడం లేదు. ఒక వైపు ప్రతి స్త్రీ గౌరవప్రదమైన జీవితాన్ని కోరుకుంటుంది. అదే సమయంలో ఇక్కడి మహిళలు తమ శరీరాలను కొన్ని రూపాయలకు అమ్ముకోవడమే కాకుండా ఇక్కడికి వచ్చే మగవారు కూడా వారిని దుర్భాషలాడుతున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇంట్లో పేదరికం లేదా ఏదైనా రకమైన బలవంతం కారణంగా ఈ మహిళలు వ్యభిచార ఊబిలో చిక్కుకుంటారు. అలాంటి స్త్రీల బాధాకరమైన కథలతో సోనాగాచి నిండిపోయింది. ఇటీవల అక్కడ ఒక మహిళ తన జీవితంలోని స్పృశించని భయపెట్టే కొన్ని అంశాల గురించి చెప్పింది.

### ఓ వ్యభిచారి గాధ...

25 ఏళ్లుగా సోనాగచ్చిలో నివసిస్తున్న మమీ్న తాను మొదట్లో ఇక్కడికి వచ్చినప్పుడు పురుషుల ప్రవర్తన చాలా దారుణంగా ఉండేదని తట్టుకోవడం చాలా కష్టమని చెప్పింది. శారీరక సుఖాన్ని ఇచ్చే ఆడవాళ్లు మనుషులం కాదు జంతువులం అనుకుంటారు. అలాంటి వారు వచ్చిన వెంటనే దూకుడు పెంచేస్తారు.ఒంటిపై రక్కడం, బూతులు తిట్టడం,బాధను భరించలేక మాట్లాడితే గదుల్లోంచి బయటకు నెట్టేయడం వంటివి చేస్తారని మామణి చెప్పింది. అయితే మగవాళ్లకు మాత్రం ఇక్కడ అలాంటివి పెద్దగా పట్టించుకోరని ... ఆడవాళ్లు ఏడుస్తున్నా.. భరించలేకపోతున్నా..ఇష్టం లేకపోయినా తిడుతూ..శారీరక హింస పెడుతూ వాళ్ల ఆనందం తీర్చుకుంటారని వాపోయింది. అయితే మొదట్లో ఇలాంటి వాళ్లను చూసినప్పుడు జీవితంపై విరక్తి కలిగేదని ..తర్వాత వేరే దారిలేక అలవాటు పడిపోతామని చెప్పకొచ్చింది. ఇంకా గమ్మత్తైన విషయం ఏమిటంటే కొందరు మగవాళ్లు తమ ఇంట్లో పడే చిరాకులను ఇక్కడకు వచ్చి బయటపెడతారని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

### సోనగాచి అంటే ఏమిటి?

సోనగచి అంటే బంగారు చెట్టు. కానీ మాటల్లో చెప్పాలంటే చాలా అర్ధమవుతుంది. నిజానికి గచ్చి ఒక చిన్న మొక్క. అది చెట్టుగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో సరైన అర్థం బంగారు చిన్న చెట్టు. అలాంటప్పుడు యువతులతో సహవాసం చేయడం తప్పా? దీని గురించి మనం ఏమీ చెప్పలేము. అయితే కొన్నాళ్లుగా సోనాగచ్చిలో వ్యభిచారం జరుగుతోంది. ఇంతకు ముందు దీనిని ఒక ప్రసిద్ధ బెంగాలీ కుటుంబం నడిపేది. అయితే ఇప్పుడు ఇక్కడ ఎక్కువగా శిథిలావస్థలో ఉన్న వ్యభిచార గృహాలు ఉన్నాయి. ఇక్కడ చాలా మంది మహిళలు నరకం వంటి జీవితాన్ని గడుపుతున్నారు.

ముందడుగు
బుధవారం, 09-10-2024, హైదరాబాద్



# మల్లన్న సన్నిధిలో..

ముందడుగు, సినిమా:

'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న చిత్రం 'ఓదెల 2'. తమన్నా ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. దర్శకుడు సంపత్‌నంది పర్యవేక్షణలో రూపొందుతోన్న ఈ చిత్రంలో తమన్నా శివశక్తి నాగసాధు పాత్రలో నటిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ జరుగుతున్నది. కాశీలో మొదలైన ఈ షెడ్యూల్ ప్రస్తుతం ఓదెల మల్లన్న క్షేత్రంలో పూర్తికానుంది. ఓదెల గ్రామంలోని అందమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. తమన్నా, మురళీశర్మ, హెబ్బా పటేల్, యువ.. ఇతర నటీనటులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇదో ఉద్వేగపూరితమైన యాక్షన్ ఎంటైర్టైనర్ అని, ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇవ్వనున్నదని మేకర్స్ చెబుతున్నారు. వశిష్ట ఎన్ సింహ, నాగమహేశ్, వంశీ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.

# టాలీవుడ్ డైరెక్టర్‌తో?



ముందడుగు, సినిమా:

తమిళ అగ్రహీరో విజయ్‌తో 'వారిసు' చిత్రాన్ని తెరకెక్కించిన టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి, త్వరలో మరో క్రేజీ ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సారి ఏకంగా ఆయన అమీర్‌ఖాన్‌ని డైరెక్ట్ చేయనున్నారట. రీసెంట్‌గా అమీర్‌కి కథ కూడా వినిపించినట్టు బీటౌన్ సమాచారం. సౌతిండియన్ డైరెక్టర్లపై అమీర్‌ఖాన్‌కి మొదట్నుంచీ మంచి గురి. ఇప్పుడంటే సౌతిండియన్ డైరెక్టర్లయిన అట్లీ, సందీప్‌రెడ్డి వంగా లాంటి వారితో బాలీవుడ్ హీరోలు తేలిగ్గా సినిమాలు చేసేస్తున్నారు కానీ.. అసలు ఈ ట్రెండ్ లేని రోజుల్లోనే ఏఆర్ మురుగదాస్‌తో 'గజనీ' చేసి భారీ విజయాన్ని అందుకున్నారు అమీర్‌ఖాన్. తాజాగా పైడిపల్లి వంశీ కథకు కూడా ఆయన పచ్చజెండా ఊపే అవకాశం ఉందని బాలీవుడ్ సమాచారం. దిల్‌రాజు బ్యానర్‌లో ఈ సినిమా రూపొందనున్నదని తెలుస్తున్నది. త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చు.

# స్కిన్‌షో చేయను



ముందడుగు, సినిమా:

'కల్యాణం కమనీయం' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువయింది చెన్నై చందమామ ప్రియా భవానీశంకర్. ప్రస్తుతం కోలీవుడ్‌లో ప్రియా భవానీశంకర్ బిజీబిజీ. తాజాగా ఆమె నటించిన తమిళ చిత్రం 'బ్లాక్' ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది ప్రియా భవానీశంకర్. 'కెరీర్ పరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా స్కిన్‌షోకు మాత్రం ఓకే చెప్పను. నా శరీరం వస్తువు కాదు. ఒక వస్తువుగా నా శరీరాన్ని చూపించాలనుకోవడంలేదు. సినిమాల్లో రాణించాలంటే అందంగా కనిపిస్తే చాలు. స్కిన్‌షో అవసరం లేదు. నా అభిప్రాయం నచ్చకే టాలీవుడ్ నుంచి వచ్చిన ఆఫర్లు క్యాన్సిల్ అయ్యాయి. అయినా సరే.. ఆత్మాభిమానాన్ని చంపుకొని స్కిన్‌షో చేయను. హీరోయిన్‌గా మాత్రమే కనిపించాలని రూలేమీ పెట్టుకోలేదు. నెగెటివ్ కేరక్టర్లు చేయడానికి కూడా రెడీ. స్కిన్ షో మాత్రం చేయను.' అంటూ కరాఖండీగా చెప్పేసింది ప్రియా భవానీశంకర్.